క్లుప్తంగా

'పది' పరీక్షల్లో స్రవంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ


సాయి రాఘవేంద్ర 10 జీపీఏ


శివకరణ్ 10 జీపీఏ

నల్లగొండ : పట్టణంలోని స్రవంతి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన పి. సాయిరాఘవేంద్ర, శివకరణ్ 10 జీపీఏ సాధించారు. ముగ్గురు విద్యార్థులు 9.7, 12 మంది 9.0 జీపీఏ సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కరస్పాండెంట్ వారణాసి రజినీకాంత్, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రోడ్ల వెడల్పు పనుల కారణంగా శుక్రవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కోర్టు ఏరియా, సుభాష్‌సెంటర్, మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ప్రారంభం


శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్

చిట్యాల : మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో భువనగిరి రోడ్డు వెంట అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు గురువారం చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్స్ సిలివేరు మౌనిక శేఖర్, బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ బొందయ్య, సల్మాకుమార్, జగిని భిక్షంరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఘంట శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట చంద్రకాంత్, తేరటుపల్లి హన్మంతు, దాసరి నర్సింహ పాల్గొన్నారు.

కరాటే అకాడమీ ప్రారంభం


విద్యార్థులతో ట్రైనీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కరాటే అండ్ జిమ్నాస్టిక్స్ అకాడమీని గురువారం ట్రైనీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షొటోకాన్ ఆధ్వర్యంలో అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, వెంకట్‌రెడ్డి, జాన్, సుదర్శన్, నర్సింహాచారి, నగేష్, నిఖిల్, సాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న పిల్లి రామరాజుయాదవ్

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామ శివాలయ ధ్వజ స్తంభ పునర్నిర్మాణానికి ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ గురువారం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లయ్య, మర్రి వెంకన్న, మారయ్య, అశోక్, విజయ్, శ్రీశైలం, పరమేష్, ఉపేందర్, శ్రీకాంత్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకుడు సుంకరి ఆనంద్‌కు సన్మానం

శాలిగౌరారం : హైదరాబాద్ కేంద్రంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు సుంకరి ఆనంద్ దంపతులను పెరిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆకారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆనంద్ సామాజిక సేవలో 20 ఏళ్లుగా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆకారం గ్రామ పెరిక కుల సంఘం అధ్యక్షుడు లోకాని వెంకటయ్య, ప్రతినిధులు వలిశెట్టి దశరథ, గోదాసు భద్రయ్య, బస్వరాజు, శ్రీనివాసులు, రాములు, జానకిరాములు, యాదగిరి, కోటయ్య, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం సాగుకు నీరందేనా !

- మరమ్మతులకు నోచుకోని కట్టంగూర్ చెరువు తూము
- తుప్పుపట్టి ధ్వంసమైన తూము తలుపులు
- కంపచెట్లతో పూడుకుపోయిన సాగు కాలువ


తూమును మట్టితో పూడ్చిన మత్స్యకారులు


కంపచెట్లతో పూడుకుపోయిన కాలువ

కట్టంగూర్ : కట్టంగూర్ పెద్ద చెరువు అలుగు పక్కనే ఉన్న తూము తలుపులు తుప్పుపట్టి శిథిలావస్థకు చేరుకున్నాయి. తూము తలుపులు దెబ్బతినడంతో పాటు అదేప్రాంతంలో బుంగ పడడంతో నీరంతా వృథాగా పోయి యాసంగిలో పంటసాగు నిలిచిపోయింది. మత్స్యకారులు ఉన్న కొద్దిపాటి నీటిని కాపాడేందుకు చెరువు అలుగు గేటు వద్ద మట్టి పోసి తూమును పూడ్చివేశారు. దీంతో చేపల పెంపకానికే చెరువు ఉపయోగపడిందే తప్ప సాగుకు ఉపయోగపడలేదు. చెరువు కింద బోరుమోటారు ఉన్న కొద్ది మంది రైతులు మాత్రమే యాసంగి పంటసాగు చే శారు. అధికారులకు రైతులు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. వరిపంట సాగు చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు యాసంగిలో పంటసాగు మానేశారు.

కట్టను కమ్మేసిన కంపచెట్లు

కట్టంగూర్ పెద్ద చెరువు కట్ట పొడువునా కంపచెట్లు కమ్మేశాయి. కట్టపై ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి అల్లుకుపోవడంతో రైతుల పంట పొలాల వద్దకు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కంపచెట్లు తొలగించకపోవడంతో రైతులు పొలాల వద్దకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

పూడిన కాలువ

పెద్దచెరువు అలుగు పక్కనే ఉన్న తూము నుంచి ప్రవహించే కాలువ పూడిపోవడంతోపాటు కంపచెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో తూముకు మరమ్మతులు చేపట్టినా పంటపొలాలకు నీరు అందే పరిస్థితి లేదు. కట్టకు ఆనుకొని ఉన్న కాలువకు మరమ్మతులు చేపట్టి కంపచెట్లను తొలగించి సక్రమంగా నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తూముకు మరమ్మతులు చేపట్టాలి



చెరువు తూము తలుపులు ధ్వంసం కావడంతో నీరంతా వృథాగా పోయింది. దీంతో పంటకు సరిపడా నీరులేక యాసంగిలో పంటసాగు నిలిపివేశాం. కాలువ పూడిక తొలగించడంతోపాటు కంపచెట్లను కూడా తొలగించాలి. అధికారులు వెంటనే స్పందించి తూముకు మరమ్మతులు చేపట్టి నూతన తలుపులు ఏర్పాటు చేయాలి.

– గట్టిగొర్ల నర్సింహ, రైతు కట్టంగూర్

త్వరలోనే మరమ్మతులు చేపడతాం

తూము గేటు తలుపులు శిథిలావస్థకు చేరడంతో నీరంతా వృథాగా పోయి రైతులు ఇబ్బందులకు గురయ్యారు. అలుగు పక్కనే ఉన్న తూముకు త్వరలో మరమ్మతులు చేపట్టి వానాకాలం పంటకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటాం. కట్టపై పెరిగిన కంపచెట్లను తొలగించడంతో పాటు కాలువ పూడికతీత పనులు పూర్తిచేయిస్తాం.

– రాజశేఖర్‌రెడ్డి, ఐబీ ఏఈ, కట్టంగూర్

ధర్మకర్తల నియామకానికి నోటిఫికేషన్ జారీ

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి నూతన ధర్మకర్తల నియామకం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి నోటిఫికేషన్ జారీ అయినట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు ఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ నెల 28నుంచి నిర్వహించనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందే ఆలయ పాలక మండలిని ఖరారు చేసే అవకాశం ఉంది.

రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దహనం


ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం స్థానిక గడియారం సెంటర్‌లో జిల్లా యాదవ సంఘం నాయకులు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్ మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రేవంత్‌రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్యయాదవ్, మామిడి పద్మ, గంగుల వంశీయాదవ్, కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, గోగుల శ్రీనివాస్‌యాదవ్, సుంకరబోయిన శివకుమార్‌యాదవ్, చల్లా కోటేశ్‌యాదవ్, కునుకుంట్ల రాజు, దాసరి సతీష్, వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు చేపట్టిన సమ్మె గురువారం 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి మాట్లాడుతూ వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి గద్దపాటి నాగేష్, ఉపాధ్యక్షురాలు పి. సులోచన, వసంత, ఇంద్రకంటి సాయికుమార్, సుజాత, జ్యోతి, శోభ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో వీఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారం 25వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో చంద్రకళ, మంజుల, భీంజీ, పురుషోత్తం, జ్యోతి, పద్మ, సిరియాల, శోభ, రమాదేవి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


కేతేపల్లి : వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు


కట్టంగూర్ : వినతి పత్రం అందజేస్తున్న జీపీ సిబ్బంది


నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ రూరల్ : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకుడు సత్యనారాయణ మాట్లాడుతు 5 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎలా జీవనం గడుపుతారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎల్లేష్, నరిసింహ, స్వామి, నగేష్, పాష, సైదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

కేతేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ అనంతుల రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమళ్ల సుధీర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు గండమళ్ల ఆశీర్వాదం, మాందాసు సైదులు, భద్రయ్య, వంటల లింగయ్య, జానయ్య, పెరిక జ్యోతి, శోభ, రమణ, నాగమణి, తానిష్, కళ్యాణబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

కట్టంగూర్ : పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల పంచాయతీ సిబ్బంది గురువారం ఎంపీడీఓ పోరెళ్ల సునితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య మాట్లాడుతూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున్నంరాజు వెంకన్న, గుడుగుంట్ల వెంకటయ్య, కత్తుల రామలింగయ్య, వేముల అంజయ్య, బెల్లి లింగయ్య, పన్నాల సత్తయ్య, మల్లమ్మ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు


శాబ్దుల్లాపురంలో మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతు


దోరెపల్లి కొనుగోలు కేంద్రంలో..

కనగల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు దాటుతున్నా లారీల కొరతతో సీరియల్ రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కాకపోవడంతో అకాల వర్షాలకు రాశుల కింద ఉన్న వడ్లు తడిసి మొలకలు వస్తున్నాయి. కొన్ని రాశుల్లో ఏకంగా గడ్డి సైతం పెరిగింది. దీంతో చేసేదేమి లేక రైతులు ఖర్చులు భరించి ధాన్యం రాశులను ఇతర ప్రాంతాల్లోకి మార్చుతున్నారు. పండిన పంటను అమ్ముకోవడానికి తిప్పలు తప్పడం లేదని దోరెపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

● ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా మేళా









నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్ సెంటర్ టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ ఉషోదయ చేనేత హస్తకళా మేళా పట్టణ ప్రజలను ఆకట్టుకుంటోంది. పోచంపల్లి బెడ్ షీట్లు, కళంకారి మంగళగిరి చేనేతలు, ఖాదీ వస్త్రాలు, జైపూర్ బెడ్ షీట్లు, బంజారా ఉత్పత్తులు, కొండపల్లి బొమ్మలు, లెదర్ బ్యాగులు, గృహోపకరణ వస్తువులు, బ్యాంగిల్స్, రాజస్థాని ఉత్పత్తులు, ఉడ్ క్రాఫ్స్ ప్రదర్శనలో ఉంచారు. ఈ నెల 17వరకు మేళా నిర్వహిస్తామని నిర్వాహకులు జెల్ల సత్యనారాయణ, కిశోర్ తెలిపారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

పెళ్లి కానుక అందజేత

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఇరువురు ఆడబిడ్డల కుటుంబాలకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి గురువారం పెళ్లి కానుక అందించారు. ఉరుమడ్ల గ్రామానికి చెందిన శిరగోని యాదయ్య కుమార్తె శిరీష, మట్టిపల్లి రమేష్ కుమార్తె యమునకు పెళ్లి కానుకగా రూ.25 వేల చొప్పున నగదు అందజేశారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మాడుగులపల్లి : 'మన ఊరికి మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని పూసలపాడు, గజలాపురం, అబంగాపురం గ్రామాల్లో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ శుక్రవారం పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని మహ్మదాబాద్ గ్రామ పరిధిలోని గుడిగుట్ట దేవాలయంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం కనులపండువగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ నిర్వహించి, పూర్ణహుతి చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ గుత్త ఉమాదేవి–ప్రేంచందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం.. కల్యాణ లక్ష్మి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలంలోని 136 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, తహసీల్దార్ ప్రసాద్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వివిధ గ్రామాల సర్పంచులు ప్రగడపు నవీన్‌రావు, చెట్టిపల్లి జానయ్య, గుడుగుంట్ల లక్ష్మమ్మ, అబ్బగోని విజయలక్ష్మి, ఏకుల కవిత, మాద నాగరాజు, ఎంపీటీసీలు ఇమడపాక లక్ష్మి, బోయిళ్ల కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి


చండూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పల్లె కళ్యాణి

చండూరు : మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ పల్లె కళ్యాణి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం ఎంపీడీఓ యాకూబ్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే మండల స్థాయి ఆటల పోటీలకు ప్రతి గ్రామపంచాయతీ నుంచి 15 నుంచి 36 సంవత్సరాల వయసు కలిగిన వారికి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ (రన్నింగ్ 100 మీటర్స్ 400 మీటర్స్, షాట్ పుట్, లాంగ్ జంప్) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో, తహసీల్దార్ అర్చనారెడ్డి , మున్సిపల్ కమిషనర్ మొయిజుద్దీన్, పీడీ నాగరాజు పాల్గొన్నారు.

15 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

మర్రిగూడ : ఈ నెల 15 నుంచి 17 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో 15 –36 సంవత్సరాల వయస్సులోపు యువతీ, యువకులకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు గురువారం తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను స్త్రీ, పురుషులకు, ఫుట్‌బాల్ కేవలం పురుషులకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు మోడల్ స్కూల్ పీఈటీ నరేష్ (9705385482) వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

నార్కట్‌పల్లి : ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్–2023 మండల స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు మండల క్రీడల కమిటీ చైర్మన్, నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పేర్లు నమోదు చేయించుకునేందుకు నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాల పీడీ రామస్వామి సెల్ నంబరు 8328384255, ఎంపీడీఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్‌రెడ్డి సెల్ నంబరు 9966288539 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : ఈ నెల 15 నుంచి 17 వరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునిత తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ వరకు ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రీడల్లో గెలిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.

నకిరేకల్‌లో 16,17 తేదీల్లో..

నకిరేకల్ : సీఎం కప్ టోర్నీలో భాగంగా ఈ నెల 16,17 తేదీల్లో నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం క్రీడల ఏర్పాట్లపై పీఈటీలతో సమీక్ష నిర్వహించారు. 15 నుంచి 36 ఏళ్ల మహిళలు, పురుషులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు పీఈటీ పుల్లయ్య 9705794159 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, ఎంపీడీఓ అండాలు, ఎస్‌ఐ గోపికృష్ణ, పీఈటీలు చింతకాలయ పుల్లయ్య, రాపోలు శైలజ, నారగోని లక్ష్మి తదితరులు ఉన్నారు.

రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీరు


నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు


డ్రెయినేజీలు లేక రోడ్డుపై నిలిచిన మురుగు


ప్రధాన రోడ్డులో నిలిచిన నీరు

నాంపల్లి : మండల కేంద్రంలో రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. గ్రామ పంచాయతీ పాలక వర్గం నిర్లక్ష్యంతో రోడ్లపై వర్షపు నీరు నిలిచి వాహనాదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మురుగు కాల్వ లేకపోవడంతో ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లుఫిర్యాదు చేసినప్పటికీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తునారు. వర్షం పడితే ఆ రోడ్లపై కనీసం వారం రోజులపాటు నీరు నిలిచి ప్రజలు, కాలనీవారు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లో వానరాలు విచ్చలవిడిగా తిరుగుతున్నా పాలక వర్గ సభ్యులు పట్టించుకోవడం లేదు.

నేల చూస్తున్న నిఘా నేత్రం


వట్టిపల్లి చౌరస్తా వద్ద కిందకు వేలాడుతున్న సీసీ కెమెరా

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి చౌరస్తా వద్ద ఉన్న సీసీ కెమెరా కొన్ని నెలలుగా కిందకు వేలాడుతూ నేలను చూస్తోంది. దీంతో ఆ దారి వెంట వచ్చే వాహనాల రాకపోకలు, ఇతర సమాచారం సీసీ ఫుటేజీలో నిక్షిప్తం కావడం లేదు. సీసీ కెమెరాకు ఉన్న స్క్రూలు ఊడిపోవడంతో ఈ నిఘా నేత్రం నేలను చూస్తోంది. సీసీ కెమెరాలను అమర్చిన సెంట్రల్ లైటింగ్ స్తంభానికి ఓ పార్టీ తోరణాలు కట్టడంతో మిగతా మూడు సీసీ కెమెరాలకు కూడా అడ్డుగా వస్తున్నాయి. స్తంభానికి ఉన్న తోరణాలను, ఫ్లెక్సీలు తొలగించి సీసీ కెమెరాలు మెరుగ్గా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్ నారాయణపురం : గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాచకొండ, తుంబావి, కడిలబావి, వెంకబావితండాలలో రూ.1.35 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం రాచకొండలో ప్రాచీన శివాలయం అభివృద్ధి పనులను, తుంబాయితండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం దుబ్బల గ్రామంలో సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గుత్త ప్రేమ్‌చందర్‌రెడ్డి, వెంకటేశం, ఎంపీటీసీ శివరాత్రి కవిత, సాగర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, పాందురంగం, పల్లె గోవర్ధన్‌రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, సింగం కృష్ణ పాల్గొన్నారు.